సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

అవగాహన కల్పిస్తున్న కే శ్రీనివాస్

నెల్లికుదురు, డిసెంబర్ 20 : ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లభించే సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఈడీ కే శ్రీనివాస్ సూచించారు. మండలంలోని శ్రీరామగిరిలో జిల్లా షెడ్యుల్డ్ కులాల సేవ సహకార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్సిడీ రుణాల పథకాలు, స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగాతో పాటు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు చేసే పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యనిర్వాహక సంచాలకులు కే శ్రీనివాస్, ఎంపీడీవో బాలరాజు, ఏఈవో సురేశ్, ఏపీఎం వరదయ్య, పంచాయతీ కార్యదర్శి మధు, అంబేద్కర్ యువజన అధ్యక్షుడు బాదరి ప్రశాంత్, ఎస్సీ కుల పెద్దలు శ్రీనివాస్, ఆరపల్లి రామచంద్రు, బూర్గుల మోష, కొమ్ము శ్రీనివాస్, సతీశ్, స్వామి, సాంబయ్య, మందు వెంకటయ్య, రాములు పాల్గొన్నారు.

బాధితుడికి రెడ్యా పరామర్శ

బాధితులను పరామర్శిస్తున్న రెడ్యానాయక్

చిన్నగూడూరు, డిసెంబర్ 20 : మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో గొర్లకాపరి చిత్తారి యాకయ్యకు చెందిన 18 గొర్లు ఊరకుక్కల దాడిలో మృతి చెంది రూ.1.20లక్షల నష్టం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ శుక్రవారం బాధితుడిని పరామర్శించారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఆయూబ్‌పాషా తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలు

మహబూబాబాద్ రూరల్/డోర్నకల్, డిసెంబర్ 20 : పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో శుక్రవారం రెండో రోజు సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించారు. వివిధ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులకు ఖోఖో, సాఫ్ట్‌బాల్, కబడ్డీ, రన్నింగ్ పోటీలను నిర్వహించారు. కొత్తగూడ, గంగారం, గూడూరు మండలాలకు మధ్యాహ్నం పోటీలను నిర్వహించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి పంపించనున్నట్లు జిల్లా క్రీడల అధికారి జ్యోతి తెలిపారు. కాగా, డోర్నకల్ బ్రిలియంట్ హై స్కూల్ గ్రౌండ్‌లో సీఎం కప్ జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించారు. పోటీలను కరస్పాండెంట్ వక్కంతుల అప్పారావు ప్రారంభించారు. బాలుర విభాగంలో ఎల్ వీరేశ్(55 కేజీలు), సాయి కుమార్(61 కేజీలు), అలీమ్(67), సాయి కార్తీక్(66), బాలికల్లో శిరీష(52 కేజీలు), సంజన(57) నిఖిత(45) మమత(49), సౌజన్య(55), అఖిల(59), ప్రవళిక 64 కేజీల విభాగంలో ఎంపిక య్యారు. వారికి మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి బహుమతులు అందజేశారు. వెయిట్ లిఫ్టింగ్ కార్యదర్శి మండలోజు సుధాకర్, మారబోయిన లక్ష్మీ నారాయణ, బుట్టి అశోక్, లక్ష్మణ్ పాల్గొన్నారు. అలాగే, డోర్నకల్ సీఎస్ఐ చర్చి బిషప్ గ్రౌండ్‌లో సీఎం కప్ జిల్లా స్థాయి ఫుట్ బాల్ పోటీలు శనివారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట స్వామి, ఎంపీడీవో శ్రీనివాస రావు తెలిపారు.

నేరుగా వరి విత్తే విధానం లాభదాయకం

నర్సింహులపేట, డిసెంబర్ 20 : యాసంగిలో నేరుగా వరి విత్తే పద్ధతిని పాటిస్తే లాభదాయకంగా ఉంటుందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎం నిర్మల అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పంటలను క్షేత్రస్థాయిలో శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి విత్తనం వెదజల్లడం, సీడర్ లాగడం, సీడ్ కంపర్టీ డ్రిల్ పద్ధతితో ఖర్చు తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో ఏవో వినయ్ కుమార్, వ్యవసాయ సాంకేతిక అధికారి మోహన్, ఏఈవో జక్కుల బాబు, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా పనిచేయాలి

ఆయాలను సన్మానిస్తున్న సీడీపీవో ఎల్లమ్మ

చిన్నగూడూరు(మరిపెడ), డిసెంబర్ 20 : చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేయాలని ఐసీడీఎస్ సీడీపీవో ఎల్లమ్మ అన్నారు. ప్రాజెక్టు పరిధిలోని ఉద్యోగ విరమణ పొందిన 24 మంది ఆయాలను మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఆడిటోరియంలో శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఏసీడీపీవో రాజ్యలక్ష్మి, సూపర్‌వైజర్లు సుధ, రాజ్యలక్ష్మి, శ్రీదేవి, కవిత, ఉష, పద్మ, శ్రీలత, సాకీరా, రాణి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

DOCUMENT MISSING
I MOHAMMAD RAJIYA @ RAJIYA, W/o. LATE: RAJAK.R/o. H.No. 5-02, THORRUR VILLAGE, PALAKURTHY MANDAL, JANGAON DIST. My Original Registered Open plot 95.05 Sq.yds Doc.No. . 1206/2010, Dt: 22-05-2010 SRO KODAKANDLA is Missing While i was travelling from Palakurthy to Thorrur I am unable to trace. So can found it Please Call 8886846370.

LOSS OF PASSPORT
I, VANGALA RAMYA PRATYUSHA D/o. VENKATA NARENDRA KUMAR VANGALA , H.No. 2-7-439, Excise colony, Hanmakonda, Hanamakonda dist. I Lost my passport, vide passport No. R3122529, issued on 4-10-2017, valid upto 3-10-2027, at my above house, and not tracedout till today. If anyone see my Passport pl inform
Cell : 9908363452.

PLOTS FOR SALE
★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్లక్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, వాటర్ ట్యాంక్‌తో. సంప్రః 8109994456.
NT-326623

PLOTS FOR SALE
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కాంగ్రెస్ పార్టీవి కక్షపూరిత రాజకీయాలు

- కేటీఆర్ హైదరాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు
- ఆయనపై అక్రమంగా కేసులు నమోదు
- మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 20 : కేటీఆర్‌కు ఐటీ రంగంలో మంచి పరిజ్ఞానం ఉండడం వల్లే హైదరాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కక్ష పూరిత రాజకీయాలు చేస్తున్నదని, ఉద్దేశ పూర్వకంగానే కేటీఆర్‌పై అక్రమంగా కేసులు నమోదు చేయించినట్లు ఆరోపించారు. ఈ పార్మలా రేసులో అవినీతి, నిధుల దుర్వినియోగం అనేది ఏమి లేదని, కేటీఆర్‌ఎపై పెట్టిన కేసులను యావత్ తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. సీఎం కుర్చీలో ఉన్న రేవంత్‌రెడ్డి అహంకార పూరితంగా వ్యవహరించటం తగదన్నారు. ప్రజల పక్షాన ఒక హుందాగా పని చేయాలని సూచించారు. ఆయన ప్రతి సారి కేసీఆర్ కుటుంబంపై అనవసరంగా మాట్లాడకుండా ప్రజల పాలనపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఓ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో రైతు రుణ మాఫీ కేవలం 40 శాతం మంది మాత్రమే అయిందని మిగతా వారు ధర్నాలు నిరసనలు చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఒక్క పథకం కూడా నిరు పేదలకు అందడం లేదన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌కు పెట్టుబడులు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడితే ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, నాయిని రంజిత్ కుమార్, లునావత్ అశోక్ నాయక్, ముత్యం వెంకన్న, మార్నేని రఘు, ఆవుల వెంకన్న, శంకర్, గోపీ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో పనిచేయాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 20 : ప్రతి పోలీస్ అధికారి క్రమ శిక్షణతో విధులు నిర్వర్తించి, మంచి పేరు తెచ్చుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు. జిల్లా పోలీస్ క్యాంపు ఆఫీస్‌లో ఉద్యోగోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ పోలోజు సోమేశ్వర్ శుక్రవారం ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఎస్పీ అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

కొత్తగూడ, డిసెంబర్ 20 : రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలైన ఘటన మండలంలోని గాదె వాగు సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన మద్యల నాగమణి తన భర్త కనకరాజుతో కలిసి బైక్‌పై వరంగల్ నుంచి పాల్వంచకు కొత్తగూడ మీదుగా వెళ్తున్నారు. కొత్తగూడ మండలంలోని గాదె వాగు సమీపంలో నర్సంపేట – కొత్తగూడ ప్రదాన రహదారిపై ఒక్కసారిగా కోతి అడ్డు రావడంతో బైక్ అదుపు తప్పి కిందపడిపోయింది. దీంతో నాగమణికి తీవ్రగాయాలు కాగా వెంటనే 108లో నర్సంపేట దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం దవాఖానకు రెఫర్ చేశారు.

దాడి కేసులో నలుగురికి జైలు

కురవి(సీరోలు), డిసెంబర్ 20 : ఒకరిపై దాడి చేసిన కేసులో నలుగురికి జడ్జి నెలరోజుల పాటు జైలు శిక్ష, రూ.6వేల జరిమానా విధించినట్లు సీరోలు ఎస్సై నగేశ్ తెలిపారు. సీరోలు పోలీస్ స్టేషన్ పరిధి జూజూర్ తండాకు చెందిన ఇస్లావత్ రాజేందర్ 2020లో తన పత్తి చేను చుట్టూ ముళ్ల కంచ వేయగా బానోత్ కసనా, బానోత్ పూల, బానోత్ పద్మ, బానోత్ కూలియా దాన్ని తీసేసి, పశువులను చేనులో మేపారు. దీంతో రాజేందర్ తల్లి వారిని ప్రశ్నించగా బూతులు తిడుతూ దాడి చేశారు. ఈ మేరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి, కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన మహబూబాబాద్ జ్యుడీషియల్ ఫ్లస్ క్లాస్ మెజిస్ట్రేట్ తిరుపతి నిందితులకు పై విధంగా శిక్ష విధించారు. ఈ మేరకు దోషులకు శిక్ష పడేలా చేసిన కోర్టు కానిస్టేబుల్ ఎస్‌కే తాజీమ్, ఎస్సై నగేశ్‌ను ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.

దవాఖానల్లో శుభ్రత పాటించాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 20 : ప్రైవేట్ దవాఖానలో శుభ్రత పాటించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమీలరావ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు ప్రైవేట్ కంటి దవాఖానలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంటి ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలు, రికార్డులను పరిశీలించారు.కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి వడ్డేబోయిన శ్రీనివాస్, డాక్టర్లు సుధీర్ కుమార్, గోవర్ధన్ పాల్గొన్నారు.

మందు డబ్బాతో రైతు ఈర్యానాయక్

పురుగు మందు డబ్బా తో రైతు నిరసన

ఇనుగుర్తి, డిసెంబర్ 20 : పురుగు మందు డబ్బాతో ఓ రైతు నిరసన తెలిపిన ఘటన మండలంలో శుక్రవారం జరిగింది. బాధిత రైతు ఇస్లావత్ ఈర్యా కథనం ప్రకారం.. మండలంలోని వీరారెడ్డిపల్లి నుంచి రూప్లతండాకు బీటీరోడ్డు పనులు చేపడుతున్న క్రమంలో గతంలో ఉన్న కల్వర్టులను వదిలి కాంట్రాక్టర్ నూతనంగా కల్వర్టులు నిర్మిస్తున్నాడు. అయితే, ఈ కల్వర్టుతో వర్షకాలంలో వరద నీరు తన పంటపొలాలను నాశనం చేస్తుందని పలుమార్లు కాంట్రాక్టర్‌కు రైతు ఈర్యా విన్నవించినా పట్టించుకోలేదు. దీంతో శుక్రవారం పురుగుల మందు డబ్బాతో అక్కడికి వచ్చి నిరసన తెలిపాడు. విషయం తెలుసుకున్న పోలీసులు వచ్చి బాధితుడికి నచ్చజెప్పి ఇంటికి పంపించారు.

తల్లి మందలించిందని యువకుడి ఆత్మహత్య

కురవి(సీరోలు), డిసెంబర్ 20 : తల్లి మందలించిందని కొడుకు ఆత్మహత్య చేసుకున్న ఘటన సీరోలు మండలం రేకులతండాలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి తేజావత్ చంద్రభాను(22) తల్లి బుల్లితో కలిసి మూడు ఎకరాల భూమి సాగు చేస్తున్నాడు. వ్యవసాయ భూమికి వెళ్లమని కొడుకును బుల్లి మందలించడంతో చంద్రభాను పురుగుల మందు తాగాడు. గమనించిన తల్లి వెంటనే ఏరియా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

- కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్
- మండలంలో ఆకస్మిక తనిఖీ

కేసముద్రం : కల్వల మోడల్ స్కూల్‌లో భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

కేసముద్రం, డిసెంబర్ 20 : ఉద్యోగులు సమయపాలన పాటించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కల్వల మోడల్ స్కూల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం తయారు చేస్తున్న భోజనాన్ని పరిశీలించారు. అలాగే, కేసముద్రం పీహెచ్‌సీలో ఓపీ రిజిస్టర్లు, మందులను పరిశీలించారు. స్టేషన్ హైస్కూల్, పెనుగొండ, బోడ మంచ్య తండాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దవాఖనాలో రోగుల కోసం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డీఈవో రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ దామోదర్, ఎంపీడీవో క్రాంతి, డీటీ ఎర్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు ఊకంటి యాకుబ్‌రెడ్డి ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన విద్యార్థులు

మహబూబాబాద్ రూరల్ : ఇటీవల చెకుముకి రాష్ట్ర స్థాయి సైన్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు శుక్రవారం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు శాస్త్ర విజ్ఞానం పెంపొందించుకుని భవిష్యత్‌లో మంచి విజయాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, సురేశ్, విజయ్ కుమార్, యుగేంధర్, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల వంటావార్పు

మహబూబాబాద్ రూరల్ : ఎమ్మార్పీ సెంటర్లో వంటావార్పు నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 20 : పట్టణ కేంద్రంలోని ఎమ్మార్పీ సెంటర్‌లో నిరసన దీక్ష చేపడుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్ రెడ్డి తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఎన్నికల ముందు తమకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, ఉద్యోగాలను రెగ్యులర్ చేసి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు వారికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

వావిలాలలో ఉపాధ్యాయుల నిరసన

నెల్లికుదురు : సమగ్ర శిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని వావిలాల ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం కరుణాకర్ కోరారు. ఈ మేరకు పాఠశాల భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నవీన్, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరో రోజుకు చేరిన రైతు సహదేవ్ దీక్ష

- మద్దతు తెలిపిన వివిధ సంఘాల ప్రతినిధులు
- నేడు కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర

మద్దతు తెలుపుతున్న వివిధ సంఘాల ప్రతినిధులు

కురవి, డిసెంబర్ 20 : కురవిలో రైతుందరికీ రుణమాఫీ జరుగాలనే డిమాండ్‌తో మండలంలోని తట్టుపల్లి గ్రామానికి చెందిన దళిత రైతు బేతమళ్ల సహదేవ్ చేపట్టిన దీక్ష శుక్రవారం ఆరోరోజుకు చేరుకుంది. దీక్షకు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేలు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నూతక్కి సాంబశివరావు, బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు తగరం నాగన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు పోలేపాక వెంకన్న, హెచ్ నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంపటి శ్రీనివాస్, జంగం రవి, ఉద్యమకారులు, గాయకులు పేర్ల గణేశ్, దళిత నాయకులు కిన్నెర మల్లయ్య, మహబూబాబాద్ డీసీసీబీ డైరెక్టర్ నలమాస సుధాకర్ గౌడ్, తదితరులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సహదేవ్ మాట్లాడుతూ రుణమాఫీ జరిగే వరకూ శాంతియుత పోరు ఆపేది లేదన్నారు. కురవి దీక్ష శిబిరం నుంచి శనివారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు శాంతియుతంగా పాదయాత్ర చేసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. రుణ మాఫీ కాని రైతులు పాల్గొనాలని కోరారు.

అమిత్ షాపై నిరసనల వెల్లువ

- వెంటనే రాజీనామా చేసి, క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- జిల్లా వ్యాప్తంగా దళిత సంఘాల ఆందోళనలు

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, డిసెంబర్ 20 : భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాపై జిల్లా వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. పలు చోట్ల దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటాలు, దిష్టిబొమ్మలను దహనం చేశారు. వెంటనే అమిత్‌షా రాజీనామా చేయాలని, దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. డోర్నకల్ గొల్లచర్ల క్రాస్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మండల అధ్యక్షుడు పెంటిక వెంకట్రాములు, నాయకులు గూడూరు వెంకన్న, కోడవండ్ల యాదగిరి, వరదయ్య పాల్గొన్నారు. గూడూరులో అంబేద్కర్ యువజన సంఘం, మాలమహానాడు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. పొనుగోడులో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. సింగుడాల వీరస్వామి, చీదురు వెంకన్న, బెజ్జం రమేశ్, సదువాల వీరస్వామి, పెద్దవెంకన్న, సతీశ్, లక్ష్మీ నారాయణ, యాదగిరి, శ్రీకాంత్, శాంతికిరణ్, దామెర స్టాలిన్, ముత్యం లక్ష్మీనారాయణ, వెంకన్న పాల్గొన్నారు. సిరోలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అట్టూరి ఇస్తారి, తగరం ఉప్పలయ్య, చిన్న వెంకయ్య, సాలయ్య, చిన్న వీరయ్య, తిరుపతయ్య, గురువయ్య, భిక్షం, కృష్ణ, ఉపేందర్, నాగన్న పాల్గొన్నారు. నర్సింహులపేటలో ప్రజాసంఘాల నాయకులు అమిత్‌షా చిత్రపటాన్ని కాల్చివేశారు. అల్వాల వీరయ్య, గునిగంటి మోహన్, మందుల యాకూబ్, సికిందర్ పాల్గొన్నారు. నెల్లికుదురులో మాల మహానాడు ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్, నాయకులు బాణాల సంజీవ, మండలీ ప్రశాంత్, అసోద ప్రవీణ్, ఆరే ఐలయ్య పాల్గొన్నారు. ఇనుగుర్తిలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జిల్లా నాయకుడు మార్తినేని పాపారావు, సావిత్ర, సోమారపు ఎల్లయ్య, ఆవుల ఉప్పలయ్య పాల్గొన్నారు. కేసముద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు వల్లందాసు రవి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. వేల్పుగొండ ఏలియా, గుగులోత్ దస్రూనాయక్, అల్లం నాగేశ్వర్‌రావు, అంబటి మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు. దంతాలపల్లిలో సీపీఎం ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేశారు. వీరన్న, మోహన్, శ్రీనివాస్, సోమలింగం, వెంకట్రానర్సయ్య, మధు, యాకన్న పాల్గొన్నారు. అలాగే, హోంమంత్రి అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ విజయేందర్ డిమాండ్ చేశారు. తొర్రూరులో జరిగిన సమావేశంలో మాలమహానాడు జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేశ్ మాట్లాడుతూ అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

నెల్లికుదురు : దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

గూడూరు : పొనుగోడులో..

హరిపిరాలలో స్టడీ మెటీరియల్ అందించిన డీఈవో రవీందర్‌రెడ్డి

లక్ష్యంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి : డీఈవో

పెద్దవంగర/తొర్రూరు : విద్యార్థులు లక్ష్యంతో చదివి పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని డీఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పెద్దవంగరలో ఉన్నత పాఠశాలలో సుంకరి శ్రీను–చైతన్య దంపతుల కుమార్తె ఖుషి మొదటి జన్మదినం పురస్కరించుకొని రూ.67వేల విలువ చేసే స్టడీ మెటీరియల్, సాయంత్రం స్నాక్స్‌ను వితరణ చేయగా, హరిపిరాల ఉన్నత పాఠశాలలో మాజీ ఉపసర్పంచ్ చెంచర్ల రాజు, టీచర్స్ సహకారంతో, కంఠాయపాలెంలో హెచ్ఎం ప్రభాకర్ ఆర్థికసాయంతో పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. అలాగే, గుర్తూరు టీజీఎంఎస్ విద్యార్థులకు పదో తరగతి పరీక్షలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవోలు శ్రీనివాస్, బుచ్చయ్య, రిటైర్డ్ హెచ్ఎం రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యతోనే ముందడుగు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 20 : విద్యతోనే ముందడుగు సాధ్యమని విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముత్యాలమ్మ ఆశ్రమ పాఠశాలలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి ఫలితాలు పొందేందుకు ప్రేరణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఏఈవో కుటుంబానికి ఆర్థికసాయం

చెక్కు అందిస్తున్న డీఈవో విజయనిర్మల, ఏడీఏ, ఏవో, ఏఈవోలు

నర్సింహులపేట, డిసెంబర్ 20 : మండలంలోని కౌసల్యదేవిపల్లి సెక్టార్ పరిధిలో ఏఈవోగా పని చేస్తున్న మిర్యాల విష్ణు ఇటీవల కారు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబానికి ఏ